తెలంగాణ

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

# ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 145 బుధవారం 26 - 06 - 2024 పేజీలు : 08 వెల : 5




## డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు

- డ్రగ్స్ విషప్రయోగంతో సమానం
- జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం

2 లో

### ఢిల్లీలో బిజీగా

## సీఎం రేవంత్ షెడ్యూల్

### నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్






న్యూఢిల్లీ,జూన్25 : ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రంవిఫలం అయిందని మండి పడ్డారు.సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాది మంది విద్యా ర్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ,

2 లో

### విద్యుత్ విచారణ కమిషన్

## రద్దు చేయండి

- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు
- ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
- రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు

2 లో

### జీవన్‌రెడ్డికి కాంగ్రెస్

## అధినాయకత్వం బుజ్జగింపు

- ఫోన్ చేసి మాట్లాడిన పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్



హైదరాబాద్‌,జూన్25తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా

2 లో



### ఫ్లైయాష్ తరలింపులో

## అక్రమాలు

- దేవుడి ముందు పొన్నం ప్రమాణం చేయాల్సిందే
- ఇంట్లోనే ప్రమాణం చేసి సవాల్ చేసిన పాడి కౌశిక్ రెడ్డి

కరీంనగర్,జూన్25:మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డాడంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ముందుగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని పేర్కొంటూ తడి బట్టలతో దేవుడి ఫొటో ముందు పాడి కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. తాను ఎక్కడా ఒక్క అవినీతి చేయలేదని.. చేసే అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాలు విసిరారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు.

2 లో

### జూబ్లీ హిల్స్‌లో

## భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : భాగ్యనగరం లోని జూబ్లీహి ల్స్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జర్నలిస్టు కాలనీ బస్టాప్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల భవనంలోని సాఫ్ట్వేర్ కం పెనీలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ వల్ల పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగాయి. మంటలు చెలరే గిన వెంటనే ఉ

2 లో

### రైతు సంక్షేమం లక్ష్యంగా

## కెసిఆర్ రైతుబంధు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,జూన్25 :రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ విప్లవాత్మక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలోనే తొలిసారి కేసీఆర్ హయాంలో రైతు బంధు అమలు చేశామన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది కేవలం నినాదం కాదని, దీనికి కొన్ని విప్లవాత్మక విధానాలు మద్దతుగా నిలిచాయని చెప్పారు. అది కేసీఆర్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మరణాలు తగ్గడంపై అరవింద్ వారియర్ అనే నెటిజన్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ స్పం దించారు. తాము తీసు కొచ్చిన పథకాల

2 లో

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

- సిఎం రేవంత్ వెంట ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : :బీఆర్ఎస్ కు వరుసగా షాకులమీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా.. లేటెస్ట్ గా పటాన్ చెరు

2 లో

# సంపాదకీయం

## దేశం ముందు ఎమర్జెన్సీని మించిన సవాళ్లు!

కొత్తగా మూడోసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న నరేంద్ర దామోదర దాస్ మోడీ..మాట తీరులో మార్పు కనిపించడం లేదు. పనితీరులోనూ మార్పు వస్తుందని అనుకోవడం కూడా భ్రమే అవుతుంది. ఇంకా పాత విషయాలను పట్టుకుని వేలాడుతూ..కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలతో ముందకు సాగాలని అనుకుంటు న్నట్లు తొలిరోజు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎమర్జెన్సీపై చేసిన వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. ఆయన చేపట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ నినాదం ఇప్పటికే బెడిసి కొట్టింది. తన పదేళ్ల కాలంలో దెబ్బతిన్న రంగాలను, ప్రజల గురించి ఆలోచించి, వాటిని సరిదిద్దుతానని చెప్పడం లేదు. ప్రధానంగా దేశం ఆర్థికంగా కుదేలయ్యింది. డాలర్ మారకం రేటు పెరుగుతోంది. నిరుద్యోగం పెరుగుతోంది. అగ్నిపథ్ పథకం పై దేశవ్యాప్తంగా అసంతృప్తి ఉంది. జిఎస్టీ భారాలు తట్టుకోలేక పోతున్నారు. వ్యవసాయానికి చేయూత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయి. పదేళ్లయినా మోడీ ఇలాంటి సమస్యలపై మాట్లాడడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయాల కోసం ప్రజలు బలిపశువులుగా చేసి ఆడుకుంటున్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీని విధించి మంగళవారం తో 50 ఏళ్లు పూర్తవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమర్జెన్సీ ఓ మచ్చ అని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు ఇంకా అవసరమా అన్నది ప్రజలు చర్చించాలి. పదేళ్లుగా మోడీ ఏటా ఇది వల్లె వేస్తూనే ఉన్నారు. ప్రజలు తమ విధానాలను విశ్వసించారని మోడీ చెప్పుకోవడం ఇంకా సిగ్గుచేటు. ఫలితాలను విశ్లేషిస్తే మోడీ పాలనా తీరుపై ప్రజలు అంకుశం దింపారు. ఇది గుర్తెరిగి దేశానికి మూడోసారి సేవ చేసే అదృష్టాన్ని కల్పించారని ఆనందపడాలి. అందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలపడం కాదు..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పాలి. ఇంకా ఎమర్జెన్సీ, కాంగ్రెస్ పాలన అంటూ సాగితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. గత పదేళ్ల పాపాలను కడుక్కుని ప్రజలకు మెరుగైన పాలన అందించాలి. ఇప్పుడు ఉన్నది బిజెపి పాలన కాదని, ఎన్‌డిఎ పాలన అని మోడీ గుర్తిస్తే మరీ మంచిది. సరికొత్త విశ్వాసంతో తాజాగా సమావేశాలను ప్రారంభిస్తున్నామని, ఈ ఐదేళ్లపాటు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుం టామని మోడీ స్పష్టం చేశారు కనుక అందుకు అనుగుణంగగా ముందుకు సాగాలి. స్వాతంత్ర్యానంతరం వరుసగా మూడోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయంగా భావించాలి. ప్రజలు బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారని అంటున్న మోడీ అందుకు తగ్గట్లుగా విపక్షాలను కూడా గౌరవించాలి. వారు ప్రజల పక్షాన పోరాటం చేసినప్పుడు సమస్యలను గుర్తించాలి. గతంలో ప్రతిపక్షాలను బుల్‌డోజ్ చేశారు. ఇప్పుడా పరిస్థితి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా విపక్షాలు నడుచుకోవాలని అంటున్న మోడీ..తనకూ అదే సూత్రం వర్తిస్తుందని గుర్తించాలి. ప్రధాని మోదీ 50 ఏళ్ల కిందటి ఎమర్జెన్సీ గురించి ఇప్పుడు మాట్లాడు తున్నారని, కానీ, గత పదేళ్లలో అప్రకటిత ఎమర్జెన్సీ గురించి ఆయన మర్చిపోయారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు గమనార్హం. నీట్ ఆందోళనలు, పశ్చిమ బెంగాల్లో రైలు ప్రమాదం, మణిపూర్‌లో కొనసాగుతున్న అశాంతిపై ఆయన మాట్లాడాలని దేశం కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. మోదీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. పార్లమెంటు లోపల, బయట ప్రజల గళాన్ని వినిపిస్తూనే ఉంటామన్నారు. ఇకపోతే పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువుదీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. విపక్ష కూటమి 'ఇండియా' నేతలు తొలిరోజే తమ ఐకమత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. లోక్‌సభలో తమకు కేటాయించిన చోట ముందు వరసలోనూ కూటమి పార్టీల నేతలు కూర్చున్నారు. తొలుత వారంతా పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. రాజ్యాంగ ప్రతులను చేతబట్టుకుని, లోక్‌సభకు కలిసి వెళ్లారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం సమయంలో రాహుల్‌గాంధీ సహా.. ఇండియా కూటమి నేతలు రాజ్యాంగ ప్రతులను గాల్లోకి ఊపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రమాణ స్వీకార సమయంలో.. 'నీట్.. నెట్'.. 'నీట్ షేమ్' అంటూ నినాదాలు చేశారు.నీట్ అక్రమాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. మరోవైపు.. ప్రొటెం స్పీకర్‌గా పార్లమెంట్‌కు ఎక్కువ సార్లు ఎన్నికైన వారికి అవకాశమివ్వాలి. అయితే.. సీనియర్ ఎంపీలున్నా.. బీజేపీ ఉద్దేశపూర్వకంగా భర్తృహరి మెహతాబ్‌ను నియమించడంపై ముందు నుంచి ఇండియా కూటమి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో.. ప్రొటెం స్పీకర్ ప్యానెల్‌లో నియమితులైన కాంగ్రెస్ సభ్యుడు కొడికున్నిల్ సురేశ్, డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు, తృణమూల్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్.. భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ వాకౌట్ చేశారు.

## విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నెల 30న ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ హనుమకొండ పద్మాక్షి టెంపుల్ రోడ్ జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ విశ్వ సమాజం ఆవిర్భావ సభ ను నిర్వహిస్తున్నామని అన్నారు . కావున అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు దురుసోజు రమేష్ (టి.వి.వి) , సీనియర్ జర్నలిస్టు చిర్ర రవి , టిపిజెఏసీ జిల్లా కన్వీనర్ డి విజయ్ , జి నరేంద్ర , తెలంగాణ బంజర్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ నుంచి బి శోభన్ నాయక్ , ఉపాధ్యాయులు కే నాగేశ్వరావు , భారత యాదవ్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్ , ప్రజా గాయకుడు పాగి వెంకన్న , బి.రాంబాబు , ఎం.శ్రీనివాసరావు , తెలంగాణ వికాస్ సమితి నుంచి ములక సురేష్ , దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దాడులుచేశారు. అక్రమ మైనింగ్‌తో రూ.300 కోట్లు కూడబెట్టారని గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన మరో రూ. 39.08 కోట్లు ఎగవేసినట్టు వెల్లడించారు.

## జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశబూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే. తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు.

## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘాటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా,విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

## జూబ్లీ హిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

ద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. భవనం లోపల నుంచి పొగ కమ్ముకుంది. పొగ కారణంతో కొంతమంది ఉద్యోగులు అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక అధికారులు ఘటన చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరు ద్ధంగా పార్కింగ్‌ను స్టోర్ రూంగా భవన యజమానులు వినియో గిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ రైతుబంధు

గురించి వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు ఖాతాల్లో వేశామన్నారు. ప్రతి రైతుకు రైతు బీమా పేరుతో రూ.5 లక్షల జీవిత బీమా కల్పించామని తెలిపారు. రూ.25 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేశామని వెల్లడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా వేల చెరువులను పునరుద్ధరించామని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు.

## ఫ్లైయాష్ తరలింపులో అక్రమాలు

ఫ్లైయాష్ తరలింపు, ఓవర్‌లోడ్ లారీల నుంచి డబ్బులు తీసుకోలేదని దేవుడి మీద ప్రమాణం చేయాలన్నారు. ఒకవేళ నువ్వు రాకపోతే అన్ని స్కామ్‌లు చేసినట్లు, అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఒప్పుకున్నట్లేనని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇటీవల కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు స్పందించారు. కౌశిక్ రెడ్డి ఎలాంటి అవినీతి చేయకపోతే చెల్పూరు హనుమాన్ టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. ఈ సవాలును స్వీకరించిన కౌశిక్ రెడ్డి ఇవాళ చిల్పూరు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలోపెద్ద ఎత్తునకాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు తరలివచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కౌశిక్ రెడ్డిని వీణవంకలోనే హౌస్ అరెస్టు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. ఈ క్రమంలో వీణవంకలోని తన ఇంట్లోనే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేసి తన నిజాయతీని రుజువు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఇటీవల కంగ్రెస్ నేత ప్రణవ్ కౌంటర్ ఇచ్చారు. చెల్పూరు హనుమాన్ టెంపుల్ దగ్గరకు రావాలని సవాలు విసిరారు. ఈ సవాలును పాడి కౌశిక్ రెడ్డి స్వీకరించారు.

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ షెడ్యూల్

కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం. తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

## డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు

అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సిఓ లు, వసతిగృహ, గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్, నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, వసతి, భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి, తాజా సరకులు వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకుభోజనం,కూరలు, పండ్లు, గుడ్లు అందజేయాల న్నారు. నాణ్యతా లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాండగా తనిఖీలు చేపడతారని, నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే, చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సంక్షేమ శాఖల ఆర్సీవోలు, వసతిగృహాలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరికి వినతిపత్రం ఇచ్చిన ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ

## -పే స్కేల్ సమస్యను వివరించిన రాష్ట్ర,జిల్లా జెఎసి నేతలు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఉపాధిహామీ పథకంలో గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓస్) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావుని రాష్ట్ర జేఏసీ చైర్మన్ లింగన్న మరియు ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ కోటయ్యల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.జెఎసి నేతలు వివరణ ఇస్తూ.. ఉపాధి హామీ పథకంలో 18 ఏళ్లుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు పెంచడంలో ముందున్నారని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉపాధి కల్పిస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పించారని తెలిపారు.ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కేల్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టిజిల్లా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పే స్కేల్ సమస్య సాధన దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన అఖిలపక్ష ఐక్యవేదిక

- పలు సమస్యలు, అక్రమాలపై ప్రజావాణిలో వినతి పత్రం అందజేత
- ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. వనపర్తికి నూతన కలెక్టర్గా వచ్చిన ఈ సంద ర్భంగా పూల బోకే ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చి పలు డిమాండ్లు ముందుంచి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, కొత్తగా వచ్చిన కలెక్టర్ గారికి ఆహ్వానం పలుకుతూ, వనపర్తి లో తిష్ట వేసిన సమస్యలు, పలు అక్రమాలపై మొత్తంగా ఎనిమిది అంశాలపై ప్రజావాణిలో వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అక్రమాలు వెలికి తీయాలని మతా శిశు సంరక్షణ అంబులెన్సు, ఇతర సామాగ్రి అమ్ముకున్న దానిపై, కార్మికుల వేతనాలు గోల్ మాల్ పైన, మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరుపై ఉన్న ప్రభుత్వ అతిథి గృహాన్ని వెంటనే పునః ప్రారంభించాలి. పాత బస్టాండు లో అన్ని షేపులు తీసివేసి చైనా బజారు ఒక్కటే ఉంచడంపై, దానికి కొత్త బస్టాండులో స్థలం ఇచ్చినా కూడా కొందరు స్వార్థపరులు వారితో కుమ్మక్కై దాన్ని ఖాళీ చేయకుండా ఉంచడంపై వెంటనే పాత బస్టాండు పున ప్రారంభించాలి. మున్సిపాలిటీలో తయ్ బజార్ మరియు ఇతర వసూళ్లలో గోల్మాల్ పై ఫిర్యాదు ఎలాంటి టెండర్లు లేకుండా చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే అవకాశం కల్పించాలి. ఇంకా పలు అంశాలపై కలెక్టర్ గారు అవగాహన చేసుకుని వాటిపై ఎంక్వయిరీ చేయించి వనపర్తి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ఈ డిమాండ్లపై ఒక నెల రోజులు టైం ఇచ్చి కాకపోతే కార్యాచరణ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, చందు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, అంజి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారణకు గిరిజనులకు ప్రత్యేక క్యాంపులు

## -మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ జయ







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సికిల్ సెల్ అనీమియా వ్యాధిని శాశ్వతంగా నివారణ చేయడానికి ఈనెల 19 నుండి జులై మూడో తారీకు వరకు ట్రైబల్ ఏరియా లోని గిరిజనులకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి తప్పనిసరిగా స్కీనింగ్ టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా సరి అయిన చికిత్సలు అందించాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీ జయ నాడు న్యూఢిల్లీ నుండి జిల్లా లకు సిఖిల్ సెల్ అనీమియా వ్యాధి ఆదివాసి గిరిజనులకు శోకకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె అన్నారు. సోమవారం కలెక్టర్లకు ఐటీడీఏ పీవో గిరిజన గ్రామాలలో తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక సమూహం అని హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు మరియు గిరిజన పిల్లల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడినదని గిరిజన ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు సోకకుండా సికిల్ సెల్ అనిమయ వ్యాధిని పారదొలడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని హాబిటేషన్స్ లలోని గిరిజన ప్రజలకు, పాఠశాలల్లో, పిహెచ్సి లలో, అంగనవాడి సెంటర్లలో, ఈ వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి తప్పనిసరిగా 0 నుండి మొదలుకొని 40 సంవత్సరాలు ఉన్నవారికి స్కినింగ్ టెస్టులు చేయాలని అన్నారు. ఈ వ్యాధులు దరిచేరకుండా ఉ ండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ప్రజలకు తప్పకుండా తెలియజేయాలని అన్నారు. ప్రతిరోజు గిరిజనులకు క్యాంపులు నిర్వహించి, స్కీనింగ్ టెస్ట్ లకు సంబంధించిన ఫోటోలు, వీడియో గ్రాపులు దానికి సంబంధించిన రిపోర్టులు తప్పనిసరిగా పంపించాలని, మెడికల్ క్యాంపులు, స్కి నింగ్ టెస్టులకు సంబంధించిన ప్రగతిని అప్పగించిన వైద్య సిబ్బంది తప్పనిసరిగా పూర్తిచేసే విధంగా వైద్యాధికారులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న 50 ఆశ్రమ పాఠశాలలో, 23 పీఎంహెచ్ హాస్టల్లో,30 వసతి గృహాలలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మరియు ఆదివాసి గిరిజన గ్రామాలలో సికిల్ సెల్ అని మీయా వ్యాధి నిర్ధారణ వైద్య శాఖ ద్వారా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డి ఆర్ డి ఓ ఎన్ రవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి కేసులో నిందితులకి 10 సంవత్సరాలు జైలు శిక్ష

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం పట్టణం నకు చెందిన పడిమల శివ , బానోత్ లక్ష్మణ్ , సంగెపు భాస్కర్ లకు గంజాయి కేసులో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు నిందితులకు యాభై వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయాధికారి కె.ఉమాదేవి సోమవారంతీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కధనం ప్రకారం ది 28.03.2022 రోజున ఖమ్మం పట్టణములోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఖమ్మం-1 ఎక్సైజ్ పోలీసు లు తనిఖీలు నిర్వహించగా, నిందితులు హెూండా ఆక్టివ స్కూటర్ పై అక్రమంగా (04) కేజీల గంజాయిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించి, అట్టి కేసును దర్యాప్తుచేసి కోర్టు లో చార్జ్షీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. శంకర్ వాదించగా , లైజనింగ్ అధికారి కె. మోహన్ రావు, కోర్టు కానిస్టేబుల్ టి. మారేశ్వర్ రావు, హెూంగార్డు యం.డి ఆయ్యూబ్ లు సహకరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:ప్రజావాణి ఫిర్యాదుల ను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా ఐ డి ఓ సి ప్రజావాణి హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన ప్రసంగిస్తూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పకుండా హాజరు కావాలని వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని ఫిర్యాదు దారునికి పంపడమే కాకుండా నివేదికను తనకు పంపాలని ఆదేశించారు నేడే ప్రజావాణిలో మొత్తం ఫిర్యాదులు 97 వచ్చినవి వచ్చే వారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆఫీస్ అమలు వచ్చేవారం నుండి అన్ని ప్రభుత్వ కాలంలో ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆదేశించారు. అందుకు అవసరమైన లాగిన్ లు శిక్షణ కార్యక్రమం ఈ వారంలో పూర్తి కావాలని సూచించారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు( రెవిన్యూ )కలెక్టర్ ఎం నాగేష్. వనపర్తి జిల్లామీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి తిలక్ రెడ్డి. వివిధ మండలాల తహసీల్దార్లు. ఎంపీడీవోలు. తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లోను ప్రతిభ చాటిన అర్వపల్లి యువ నాగశ్రీ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : అర్వపల్లి యువ నాగశ్రీ మాంటిసోర్రి పాఠశాల లో 10 వ తరగతి లో 9.6 శాతంతో ప్రధమ శ్రేణి లో ప్రతిభను చాటి ఖమ్మం జిల్లా హెడ్ కోర్టర్ లో ఎస్ ఆర్ కాలేజీ లో మొదటి సంవత్సరం ఇంటర్ లో జాయిన్ అయ్యి మొదటి సంవత్సరం ఫలితాల్లో 448మార్కులు కైవసం చేసుకున్నది. తనకు వొచ్చిన మార్కుల పై సంతృప్తి చెందక ఇంప్రూవ్మెంట్ రాసి 470/462 సాధించింది. ఈ సందర్భంగా కళాశాల యాగమాన్యం మరియు సిబ్బంది మరియు స్నేహితులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
బుధవారం 26 -06- 2024


# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలి


## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆదేశిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామం నుండి ఈదబోయిన మల్లయ్య, తనకు సర్వే నెం. 1601 లో 12 కుంటల భూమి కాల్వ భూసేకరణ క్రింద తీసుకున్నట్లు, నష్టపరిహారం రాలేదని, ఇప్పించుటకు కోరగా, జిల్లా ఇర్రిగేషన్ అధికారిని తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం నారాయణపురం నుండి కాట్ర రామకృష్ణ, సర్వే నెం. 257, 258, 259 లలో. 4.12 కుంటల భూమిలో తమ తండ్రి గారి వాటా నుండి 2.12 కుంటల భూమికి గాను 1.30 కుంటల భూమి మాత్రమే పాస్ బుక్ లో నమోదు అయినట్లు, మిగతా భూమి నమోదుకు కోరగా, బోనకల్ తహశీల్దార్ ను పరిశీలించి, చర్యలకై ఆదేశించారు. రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం నుండి ఏ. పద్మ, తమ భూమి, విజయవాడ-నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద సేకరణ చేశారని, స్థల స్వభావం మార్పు చేసి, మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. స్థానిక మామిళ్లగూడెం నుండి జి. రంగమ్మ, తనకు స్వాతంత్ర్య సమరయోధుల క్రింద గుడిమల్ల సర్వే నెం. 289 లో 2011 లో ఇంటి స్థలం ఇచ్చారని, అట్టి స్థలం గుట్టలతో ఇల్లు కట్టుకోవడానికి అనువుగా లేదని, అనువుగా ఉన్న మరో స్థలం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. వి.ఎం. బంజర, పెనుబల్లి మండలం నుండి బండారు మణికంఠ, తనకు ఉపాధి కొరకు మీసేవా కేంద్రం మంజూరు కు కోరగా, ఇడిఎం కు తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం, ఖానాపురం హావేలి లో స్వాతంత్ర్య సమరయోధులకు సర్వే నెం. 37 లో ఇచ్చిన ప్లాట్లకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్లాటుదారులు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ను పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి భూక్యా జ్యోతి, తాను ఏఎన్ఎం గా పనిచేసినట్లు, వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం పోస్టు ఇప్పించగలందులకు కోరగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ని పరిశీలనకై ఆదేశించారు. చందుపట్ల గ్రామం, కల్లూరు మండలం నుండి తిరుపతి రావు, తన కుమార్తె పరీక్ష వ్రాయగా, పాల్వంచ టీజి డబ్ల్యూఆర్ఎస్ లో సీటు వచ్చినట్లు, దగ్గరలోని కల్లూరు సాంఘీక సంక్షేమ గురుకులం లో సీటు ఇప్పించుటకు కోరగా, పరిశీలనకై జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం నుండి ఎస్ కె. జాని మహ్మద్ తనకు ఇల్లు, పెన్షన్ మంజూరు కు కోరగా, పరిశీలనకై తహశీల్దార్ ను ఆదేశించారు. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం నుండి ఎస్కె. ఉబెదుల్లా, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరుకు కోరగా, తగుచర్యకై డిఆర్డీవో ని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమ అనంతరం అధికారులతో, అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించి, సీఎంఓ ప్రజావాణి దరఖాస్తులు జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించి 328 పెండింగులో ఉన్నట్లు, ఇట్టి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను
- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష
- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు
- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కుటుంబ సభ్యులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

# శ్రీశైలం హైడల్ జెన్కో నాలుగో యూనిట్ పనులకు త్వరగా టెండర్లు పిలవండి

- రెండు కోట్లు ఖర్చు పెట్టే నిర్ణయం కోసం 60 కోట్లు పోగొట్టుకోవడం అర్థం లేని పని
- స్వీపర్ నుంచి సి ఈ వరకు ఒక కుటుంబం.. అందరం కలిసి సంపద సృష్టిద్దాం
- ఏ సమస్య వచ్చినా వినడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుంది
- శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడల్ జెన్కో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మరమ్మతుకు గురైన యూనిట్ 4 పనులకు త్వరితగతిన టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ పవర్ జనరేషన్ ప్రాజెక్టులో పర్యటించి మంత్రి జూపల్లి, ఇంధన శాఖ సిఎండి ఎస్ .ఏ. ఎం.రిజ్వీ తో పాటు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఒక సీజన్లో మూడు నెలల్లో 60 కోట్ల విలువైన విద్యుత్తును ఇక్కడ ఉత్పత్తి చేస్తాం.రెండు కోట్ల రూపాయల ఖర్చు అయ్యే మరమ్మతు పనుల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో జాతీయ మూలంగా 60 కోట్ల విలువైన విద్యుత్తును కోల్పోవడం అర్థం లేని పని అని డిప్యూటీ సీఎం తెలిపారు భట్టి విక్రమార్క అన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ జెన్కో ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణమైంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా ప్రసిద్ధిగాంచిన హిటాచి సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మించింది అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టులో చోటు చేసుకున్న 20 20 నాటి దుర్ఘటన అందరికీ బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. నాటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం నుంచి యూనిట్ ని కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి, అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏం కావాలన్నా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రతి పనికి, అభివృద్ధికి విద్యుత్ అనేది ప్రధాన ఆధారంగా ఉంది అని తెలిపారు.జెన్కో ప్రాజెక్టుకు సంబంధించి ఎంత త్వరగా నిర్ణయాలు తీసుకుంటే అంత మంచిదని,తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ఇక్కడ సాధించవచ్చు అని తెలిపారు. ఫలితంగా తక్కువ ధరలకే తెలంగాణ ప్రజలకు విద్యుత్తును అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రమాదం నుంచి పని ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలకు సంబంధించి ఏం నేర్చుకున్నారని అధికారులను ప్రశ్నించారు. అంగారక గ్రహం పై రాకెట్ను పంపిస్తున్న సమయంలో, గుండు సూది కదిలిన కనిపించే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పుడు ప్లాంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాటిని అధికారులు కనెక్ట్ చేసుకోవడం వంటివి చేపట్టాలన్నారు. ప్లాంట్ లోకి వచ్చే ప్రతి మనిషికి చిన్న ఆక్సిజన్ సిలిండర్ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో నిధులు సమస్య కాదు, మనిషి ప్రాణం విలువైనది, స్వీపర్ నుంచి సీఈ వరకు ఇదే సూత్రం వర్తిస్తుందన్నారు. ప్లాంట్లో భద్రతా చర్యలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెల్ పాండ్ తెగిపోయింది మరమ్మతులు చేయలేదని ఎమ్మెల్యేలు సమావేశంలో దృష్టికి తెచ్చారు, దీనికి సంబంధించి ఎమ్మెల్యేలు ప్రతిపాదిస్తూ లేఖలు ఇస్తే వెంటనే ఆ పనులు చేపడదామని డిప్యూటీ సీఎం అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, విద్యుత్ శాఖలో స్వీపర్ నుంచి సిఇ వరకు ఒక కుటుంబంలా పనిచేయాలని, అందరం కలిసి సంపాదన సృష్టించి ఆస్తులు పెంచాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా వినడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది, పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు.. ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు డి మోషన్స్ ఒంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని ఈ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, పరిణికా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ తలదించుకునే అంశం

**- నిందితులను ఇప్పటికే రిమాండ్ చేశారు.. పూర్తి సమాచారం సేకరించి కఠిన చర్యలు తీసుకుంటాం - ఈశ్వరమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుంది, ఆదుకుంటుంది - మంత్రి జూపల్లితో కలిసి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఈశ్వరమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**






ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, మొల చింతలపల్లి కి చెందిన చెంచు గిరిజన మహిళ ఈశ్వరమ్మ పై జరిగిన అత్యాచారం ఘటన అమానవీ యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.. సోమవారం ఉదయం నిమ్స్ హాస్పిటల్ లో బాధితురాలు ఈశ్వరమ్మను కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మంత్రి జూపల్లి తో కలిసి మీడియాతో మాట్లాడారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తలదించుకునే ఘటన ఇది అని పేర్కొన్నారు. యావత్ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అంశం ఇది అన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు గారు బాధితురాలను నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని, మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి సైతం తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు ఈశ్వరమ్మ తిరిగి పూర్తిగా ఆరోగ్యంతో కోలుకునే వరకు ఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటాం అంటే అంతవరకు చదివిస్తాం, సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్ని చర్యలు ప్రభుత్వపరంగా చేపడతామన్నారు. ఈశ్వరమ్మ ఘటనలో సమీప బంధువులైన బావ, అక్క తోబాటు బయట ఒకరు ఇద్దరు ఉన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. నిందితులను ఇప్పటికే రిమాండ్ కు తరలించారని, ఈ ఘటనలో పూర్తి సమాచారం సేకరించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించినట్టు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో ఈశ్వరమ్మ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్య అధికారులను కోరారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

**భయానికి గురవుతున్న గ్రామ ప్రజలు**





భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొప్పూరు గ్రామంలో కొంతమంది చిన్నారులు ఆరు బయట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడికి దిగాయి. కొమ్ముల నందగోపాల్ 8 ఉట్కూరి మనస్విని కి తీవ్ర గాయాలు అయినాయి చుట్టుపక్కల వారు అప్రమత్తమై పిల్లల్ని కాపాడి దగ్గర్లో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి చికిత్స అందించారు గ్రామంలో వీధి కుక్కల బెడద చాలా రోజుల నుంచి వెంటాడుతుంది అని గ్రామస్తులు తెలుపుతున్నారు గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతున్నాయి సాయంత్రం అయితే బయటకు వెళ్లలేని పరిస్థితి అని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. గ్రామపంచాయతీ వారు కలగజేసుకొని కుక్కల బెడద లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

# సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**- దోమలకు అవకాశం ఇవ్వొద్దు**
**- ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి**



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుం టూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ మార్పులు సంభవించి, సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని, తీసుకునే ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.బాక్టీరియా,వైరస్ లు,ఫంగస్ , దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందునతగు జాగ్రత్తలు తీసుకుంటూ వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు.

# లీగల్ సెల్ కన్వీనర్ గా' సింగం'





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు సింగం జనార్ధన్ ను లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారం తన చాంబర్లో లీగల్ సెల్ కన్వీనర్ గా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు అందజేశారు.. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ బలోపేతనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. లీగల్ సెల్ న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.. తన నియామకానికి సహకరించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కి, బట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నాం

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి, రైతు భరోసా పథకం పై వ్యవసాయ మంత్రి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల నుండి అభిప్రాయ సేకరణను క్రోడీకరించి, రైతు భరోసా పై కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డా. మల్లారెడ్డి ప్రస్తుత వానాకాలం నందు వివిధ దశలలో ఉన్న పంటలకు సంబంధించి సూచనలు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, రైతులు కూసుమంచి రైతు వేదిక నుండి పాల్గొనగా, జిల్లాలో రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం, కొనిజర్ల మండలం తనికెళ్ళ, కల్లూరు మండలం కొర్లగూడెం, బోనకల్, కూసుమంచి రైతువేదికల నుండి పెద్ద సంఖ్యలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, యువకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# కలిసి పని చేద్దాం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

## - ఎంపీ డాక్టర్ మల్లు రవి

## ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పార్లమెంట్ సభ్యుడిగా డా . మల్లురవి కేంద్రంలో, రాష్ట్రస్థాయిలో వనపర్తి శాసనసభ్యుడుగా మేఘారెడ్డి గారు ఇద్దరం కలిసి పని చేస్తూ వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని మంగళవారం ఢిల్లీ కేంద్రంగా సంయుక్తంగా ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లురవిగారు అఖండ విజయం సాధించి పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరై ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ మల్లు రవి గారిని గజమాల వేసి, శాలువాల, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, ప్రతి ఒక్కరంగం పై దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న బుక్ డిపోల పై చర్యలు తీసుకోవాలి..!!

## -పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్



సిద్ధిపేట,తెలంగాణ ముచ్చట్లు: అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న బుక్ డిపోల పై చర్యలు తీసుకోవాలని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా సిద్దిపేట జిల్లాలో వివిధ ప్రైవేటు పాఠశాలలు స్థానికంగా ఉన్న బుక్ డిపోలతో మిలాఖత్ అయి ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విద్యార్థులకు కావాల్సిన పాఠ్య పుస్తకాలను అమ్ముతున్నారని మండిపడ్డారు.నర్సరీ పాఠ్య పుస్తకాలకు నలపై అయిదు వందలు,ఒకటవ తరగతికి యాభై అయిదు వందల రూపాయలకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాలను అమ్ముతున్నారు. సిద్దిపేటలో సంధ్య,నాగేంద్ర,లలిత,శ్రీ రాజరాజేశ్వర,కామాక్షి, కృష్ణ,రామకృష్ణ,సంతోష్ బుక్ డిపోలు ఒక్కో పాఠశాల విద్యార్థికి ఒక్కో విధంగా ధరలను నిర్ణయించి పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్నారు . ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులకు తోడు ఈ పాఠ్యపుస్తకాల అధిక ధరలు తల్లిదండ్రులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు ఈ బుక్ డిపోలను సందర్శించి వాటి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సర్వే ను ప్రారంభించాం

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో గత సంవత్సరంలో పంటలు వేయని భూములకు సంబంధించి, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సర్వే ను మంగళవారం నుండి ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల తో కలిసి, కూసుమంచి మండల కేంద్రం, కూసుమంచి క్లస్టర్ లో చేపడుతున్న సర్వే ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ భూముల సర్వే ను వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సంస్థ కు చెందిన అధికారులచే చేపట్టి , ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని అన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన సర్వే నెంబర్లతో ఇట్టి సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులను ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు వున్నారు.

# భవిష్యత్ బిఆర్ఎస్‌దే.. ఎవరూ తొందరపడకండి

## ఎమ్మెల్యేలతో కెసిఆర్ లంచ్ మీటింగ్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు.



# మండల కో ఆర్డినేటర్ గా పవన్ కళ్యాణ్ నియామకం

కామారెడ్డి,తెలంగాణ ముచ్చట్లు: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో కామారెడ్డి మండల కో ఆర్డినేటర్ గా పవన్ కళ్యాణ్ నియామకం అయ్యారు. ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్, కో ఫౌండర్ మసూద్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను నిబంధనలకు లోబడి సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిదులు రాజు, సంతోష్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి శివారులోని మంగళవారం రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయ పల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్యాల గోడౌన్ లో ఎస్.పీ.ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని, మిగతా 43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని, మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ లో ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళ వారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రెండో రోజున తెలంగాణ వారికి అవకాశం ఇవ్వగా.. ప్రమాణ స్వీకారం చేశారు. జై హింద్, జై తెలంగాణ, జై సంవిదాన్(రాజ్యాంగం) అంటూ ముగించి అలోచింపజేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# ఆందోళన కలిగిస్తోన్న అమెరికాలో ఉద్యోగాల కోత

## - నెరవేరని మేకిన్ ఇండియా సంకల్పం
## - దేశీయ ఉత్పత్తులకు దక్కని ప్రోత్సాహం
## - చిన్నతరహా పరిశ్రమలను ఆదుకుంటేనే మేలు

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** అమెరికాలో ఉద్యోగాల కోత ఆందోళన కలిగిస్తున్న వేళ ..నిరు ద్యోగులకు భరోసా కల్పించేలా భారత ప్రభుత్వం పథకాలు అమలుచేయాలి. పట్టాలు చేతబట్టుకుని వెళ్లిన వారు మళ్లీ బ్యాగు సర్దుకుని వచ్చే దుస్థితి వచ్చింది. చెప్పాపెట్టకుండా అనేక కంపెనీల్లో ఉద్యోగులను తొలగించేస్తున్నారు. దీంతో ఆశతో అమెరికా లాంటి దేశాకు వెళ్లిన వారు బిక్కమొహం వేసుకుని తిరిగి రావాల్సి వస్తోంది. అలాంటి వారు స్వదేశానికి వస్తే వారికి అండగా నిర్ణయాలు తీసు కోవాలి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా వెనక్కి వచ్చిన వైద్య విద్యార్థులవిషయంలో అన్యాయం జరిగింది. ఇప్పుడు వీరికీ అలాంటి అన్యాయం జరగరాదు. దేశం అండగా నిలిచిందన్న సంకేతాలు ఇవ్వాలి. ఉద్యోగాల కల్పనకు ఎంతయినా వెచ్చిం చాలి. కొత్తగా పని దొరికే రంగాలను ప్రోత్సహిం చాలి. వారి కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయ మిది. దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం ఉపాధి వైపు మళ్లేలా సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొడిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది.

# ఎమ్మెల్యే సంజయ్ చేరికతో పార్టీలో చిచ్చు

## - రాజీనామా చేస్తా..పల్లెల్లో తిరుగుతా
## - కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తిరుబావుటా
## - బుజ్జగింపులతో దిగిరాని కాంగ్రెస్ సీనియర్ నేత
## - హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతా.. దాపాదాస్ మున్షీ ఫోన్..

**జగిత్యాల, తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై ఇప్పటికే అసహనంతో ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పల్లెలన్నీ తిరుగుతానని వెల్లడించారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. అయితే పార్టీ మారే ఆలోచన ఇప్పటివరకు అయితే లేదని పేర్కొన్నారు. అలాగే ఏ పార్టీ నుంచి కూడా ఆహ్వానం లేదన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వచ్చి మాట్లాడారని జీవన్ రెడ్డి తెలిపారు. తనతో కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ దీపదాస్ మున్షీ కూడా మాట్లాడారని పేర్కొన్నారు. బీజేపీ నుంచి ఎవరూ తనను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఏ పార్టీ నుంచి తనకు కాల్స్ రాలేదని తెలిపారు. ఈ స్టేజ్‌లో పార్టీ నుంచి గౌరవం కోరుకున్నా.. కానీ ఈ రోజు తనకు ఆ గౌరవం దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లు పార్టీ ప్రతి నిర్ణయాన్ని పాటించానని తెలిపారు . నష్టం కలిగినా పార్టీ ఎక్కడ పోటీ చేయాలన్నా చేశానని పేర్కొన్నారు. తన ప్రమేయం లేకుండానే జరగాల్సింది జరిగిందని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సోమవారం శ్రీధర్ బాబు కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ ఆయన లొంగలేదు. '200 కోట్ల రూపాయల నిధులు ఇచ్చి కండువా కప్పడం అవసరమా? ఇప్పుడు ప్రభుత్వానికి ఏమైంది? నా సీనియారిటీ, సిన్సియార్టీకి ఇచ్చే విలువ ఇదేనా? కార్యకర్తల కష్టాలు, మనోభావాలు అక్కర్లేదా?' అంటూ మంత్రి శ్రీధర్‌బాబు ఎదుట ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చుకోవడంపై కినుక వహించిన జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తన ఇంటికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుపై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు రెండుసార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడండి అంటూ జీవన్‌రెడ్డిని కోరినా, 'మాట్లాడను' అంటూ తిరస్కరించినట్టు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ ఫోన్ చేశారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ చెప్పినట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో మరోసారి జీవన్ రెడ్డితో ఆయన మాట్లాడారు. రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని లక్ష్మణ్ కోరారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరిద్దరు సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడికి లేఖలు పంపించినట్లు ప్రకటించారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి జీవన్‌రెడ్డిని సముదాయించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. సోమవారం మధ్యాహ్నం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్, మరో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జీవన్‌రెడ్డిని కలిసి ఆయనకు నచ్చజెపుతూ తొందరపాటు నిర్ణయం ఏదీ తీసుకోవద్దని కోరినట్లు తెలిసింది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పార్టీ అధినాయకత్వం మంత్రి శ్రీధర్‌బాబును దూతగా పంపగా ఆయన చర్చలు జరిపారు. జీవన్‌రెడ్డి మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటామని, ఆయనకు ఏ మాత్రం ప్రాధాన్యం తగ్గకుండా పార్టీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గతంలో మాదిరిగానే ఆయన పార్టీకి పెద్ద దిక్కుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సంఘటన కారణంగా మనస్తాపానికి గురైనట్లు జీవన్‌రెడ్డి వివరించారని, అన్ని విషయాలను అధిష్ఠానానికి తెలియజేస్తానని తెలిపారు. అనంతరం జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జరిగిన పరిణామాలపై శ్రీధర్‌బాబుతో చర్చించానన్నారు. కాంగ్రెస్ అభ్యున్నతి కోసం కృషి చేసిన కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత పార్టీపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పార్టీ నిబంధనల్ని పాటిస్తానని, అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసిన జీవన్‌రెడ్డి పరాజయం పాలయ్యారు. ఆయన్ను గెలిస్తే నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లోనూ జోక్యం చేసుకుంటారన్న ఉద్దేశంతో అక్కడి నాయకులు ఆయనకు సహకరించలేదన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న నాయకుడికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో సాన్నిహిత్యం ఉంది.

# ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

## - స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్
## - ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ నామినేషన్
## - నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి సై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఎ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం 12.00 గంటలకు ముగిసింది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తో మోడీ నేతృత్వంలోని ఎన్ డిఎ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ విషయంలో ఓ అంగీకారానికి రాలేకపోయింది. దాంతో స్పీకర్ పదవికి పోటీ నెలకొంది. 18వ లోక్ సభ తొలి రోజు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సహా 262 మంది కొత్తగా ఎన్నికయిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. కాగా మిగతా 281 మంది కొత్త ఎంపీలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. వారిలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ ఉన్నారు. స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగనున్నది. ఇదిలావుండగా ఇండియా బ్లాక్ కు చెందిన ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదాలతో, రాజ్యాంగం ప్రతులను పట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27 న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే పక్రియ కొనసాగనున్నది. వచ్చే వారం ఉభయ సభలలో ప్రధాని మోడీ చర్చలపై సమాధానాలు ఇవ్వనున్నారు.

# కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ ప్రత్యేకం

## తెలుగులో ప్రమాణం చేసిన తమిళ ఎంపి

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన లోక్ సభ ఎంపీ గోపినాథ్ పార్లమెంటులో తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. లోక్ సభలో ఎంపీల ప్రమాణ స్వీకారం రెండో రోజూ కొనసాగుతోంది. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ఎంపీలతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారు. అనేక మంది ఎంపీలు తమ మాతృ భాషలో ప్రమాణం చేశారు. తమిళనాడు, పుదుచ్చేరి కి చెందిన 40 మంది ఎంపీలు లోక్ సభ రెండో మధ్యాహ్నం 2.15 గంటలకు ఒక్కొక్కరుగా ప్రమాణస్వీకారం చేశారు. కాగా కృష్ణగిరి ఎంపీ తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడులోని కృష్ణగిరి ఆంధ్రప్రదేశ్ ను ఆనుకుని ఉంటుంది. ఇక్కడ తమిళులు ఎక్కువే అయినప్పటికీ, తర్వాతి స్థానాలలో తెలుగు, కన్నడ వారు అధికంగా నివసిస్తుంటారు. తమిళనాడు నుంచి బెంగళూరుకు వెళ్లే దారి మధ్యలో ఉంటుంది ఈ కృష్ణగిరి. ఈ సందర్భంగా పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమిళనాడు నుంచి ఎంపీగా గెలుపొందిన కె.గోపీనాథ్ తెలుగులో ప్రమాణస్వీకారం చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా విజయం సాధించిన ఆయన.. రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. చివరలో జై తమిళనాడు అని నినాదం చేశారు. గతంలో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికైన సమయంలోనూ ఆయన తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. అంతేకాకుండా పలు అంశాలపై తెలుగులోనే అడగ్గా.. అప్పటి ముఖ్యమంత్రి జయలలిత తెలుగులోనే సమాధానాలు ఇచ్చేవారు. మహారాష్ట్రకు చెందిన పలువురు సభ్యులు మంగళవారం ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేశారు. ఎన్సీపీ (ఎస్‌పీ) ఎంపీ సుప్రియా సూలే ప్రమాణస్వీకారం అనంతరం ప్రొటెం స్పీకర్ భర్తృహరి కాళ్లకు నమస్కరించారు. అనంతరం భాజపా సీనియర్ నేత, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశీస్సులు తీసుకున్నారు. మహారాష్ట్ర ఎంపీలు ప్రమాణస్వీకారం తర్వాత జైహింద్, జై మహారాష్ట్ర, జైభీం, జై శివాజీ అంటూ నినాదాలు చేయగా.. ప్రమాణస్వీకార పత్రంలో ఏముందో అదే చెప్పాలని ప్రొటెం స్పీకర్ సభ్యులకు సూచించారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో పాటు 262మందితో ప్రమాణస్వీకారం చేయించగా.. మిగతా సభ్యుల ప్రమాణస్వీకారం కొనసాగుతోంది.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL12273
బుధవారం 26 -06- 2024


# సినిమా న్యూస్



# బ్రౌన్ డిజైన్ లో కళాకవతి కవ్వింపు!






కీర్తి సురేష్ ఆన్ స్క్రీన్ పై గ్లామర్ డోస్ పెంచిన సంగతి తెలిసిందే. పాత్ర పరంగా ఎంతవరకూ నటించాలో? అంతవరకూ పూర్తిగా న్యాయం చేస్తుంది. మునుపటిలా మడికట్టుకుని కూర్చుంటే వచ్చే అవకాశాలు రావని మారిందా? దర్శకుల ఒత్తిడి కారణమా? అన్నది పక్కనబెడితే మార్పు తో కొత్త అవకాశాలు బాగానే అందు కుంటుంది. కొంతవరకూ తనలో ఛేంజోవర్ ప్రొఫెషనల్ గా కలిసొచ్చింది. కానీ ఆఫ్ ది స్క్రీన్ మాత్రం అమ్మడు రూల్స్ ఎక్కడా బ్రేక్ చేయడం లేదు. ఫరిది దాటి గ్లామర్ షో చేస్తు న్నట్లు ఇంతవరకూ ఎక్కడా దొరకలేదు. నెట్టింట షేర్ చేసే ఫోటోల్లో తన కట్టుబాట్లను మాత్రం తూచ తప్పకుండా పాటిస్తూనే ఉంది. అందాలు కనిపించే డ్రెస్ లకంటే డ్రెస్ తోనే అందం తీసుకొచ్చే పాలసీతో ముందుకెళ్తుంది. ఆఫ్ ది స్క్రీన్ లో స్కిన్ షో...క్లీవేజ్ షో వంటి వాటికి తొలి నుంచి దూరంగానే ఉంది. ఇప్పటికీ అదే మెయింటెన్ చేస్తోంది. తాజాగా ఇన్ స్టాలో మరో పిక్ వదిలింది. ఇందులో అమ్మడు ఒళ్లంతా కప్పేసిన డిజైనర్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. బ్రౌన్ రంగు డిజైన్ లో అమ్మడు తనదైన మార్క్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంది. అమ్మడి మ్యాకప్, అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చి దిద్దాయి. ముఖ్యంగా చెవులకు ధరించిన గోలుసుల్ని పోలిన చెవులీలు సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతున్నాయి. కళావతి డ్రెస్ కంటే చెవులీలే హైలైట్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సొగసరి అభిమానులు కీర్తి అందాన్ని పొగిడేస్తూ ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. కీర్తి కెరీర్ అయిపోయింది అనుకుంటోన్న సమయంలో అమ్మడు ఎలా కంబ్యాక్ అయిందో తెలిసిందే. హీరోయినే అనే ఇమేజ్ ని పక్కనబెట్టి సిస్టర్ పాత్రలకు సిద్దమై ఉనికిని కాపాడుకుంది. దీంతో మళ్లీ హీరోయిన్ ఛాన్సులు పుంజుకున్నాయి. ప్రస్తుతం కీర్తి సురేష్ ఖాతాలో తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లు ఉన్న సంగతి తెలిసిందే.

# కల్కి కథ రెండు రోజులు అదే ట్రాన్స్ లో.. అమితాబ్ కమల్ కూడా..?



బాహుబలి తర్వాత ప్రభాస్ మళ్లీ తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు చేసిన సినిమా కల్కి 2898 ఏడి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విజువల్ వండర్ గా వరల్డ్ సినీ లవర్స్ కి ఒక మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రిలీజ్ ఇంకా 3 రోజులే ఉన్న సందర్భంగా చిత్ర యూనిట్ భారీ ప్రమోషన్స్ చేస్తున్నారు. రీసెంట్ గా కల్కి టీం ముంబైలో రిలీజ్ ట్రైలర్ వదలగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ టైం లోనే ప్రభాస్ కల్కి టీం తో ఆ సినిమాలో నటించిన బిగ్ బి అమితాబ్ బచ్చన్ స్పెషల్ చిట్ చాట్ నిర్వహించారు. కల్కి సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను ఈ ఇంటర్వ్యూలో తెలియచేశారు. ప్రభాస్, కమల్ హాసన్, అమితాబ్, దీపికా పదుకొనేతో పాటుగా నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్ లు కూడా ఈ ఇంటర్వ్యూలో భాగం అయ్యారు. ఇలాంటి గొప్ప సినిమాను ఇద్దరు మహిళలు నిర్మించడం నిజంగా అభినందనీయమని అమితాబ్ అన్నారు. సినిమా ఎలా మొదలైంది అన్న విషయాన్ని చెబుతూ నాగ్ అశ్విన్ కథ చెప్పినప్పుడే రెండు రోజులు మామూలు మనిషిని కాలేకపోయానని ప్రియాంక దత్ అన్నారు. ఈ సినిమాలో తను భాగమైనందుకు సంతోషంగా ఉందని అన్నారు అమితాబ్. సినిమాలో తన పాత్ర కోసం 3 గంటల దాకా మేకప్ వేసుకున్నానని గుర్తు చేసుకున్నారు. ప్రభాస్ తో తన ఫైట్స్ ఉన్నాయని ఆయన ఇండియన్ సూపర్ స్టార్.. ఈ విషయంలో ప్రభాస్ ఫ్యాన్స్ తనను క్షమించాలని అన్నారు అమితాబ్. ఐతే అందుకు ప్రభాస్ కూడా వాళ్లంతా మీ ఫ్యాన్స్ కూడా సార్ అని అన్నాడు. ఇక కమల్ హాసన్ కూడా కల్కి సినిమాకు పనిచేయడం పై తను పొందిన అనుభూతిని పంచుకున్నారు. కథ పేపర్ మీద ఉండటం వేరు తెర మీద కనిపించడం వేరు. నాగ్ అశ్విన్ ఒక అద్భుతమైన కథ రాసుకున్నాడు కానీ ఎలా తీస్తాడన్న డౌట్ కలిగింది. కానీ అమితాబ్ సార్ సీన్స్ చూశాక నమ్మకం కలిగిందని అన్నారు. అంతేకాదు ఈ సినిమా షూటింగ్ టైం లో తనని బాగా నచ్చిన మరో అంశం షూటింగ్ అంతా చాలా ప్రశాంతంగా ఎలాంటి అనవసరమైన హడావిడి లేకుండా జరిగింది.

# సమంతపై తప్పుడు ప్రచారం



మయోసైటిస్ నుంచి కోలుకుని వరుస చిత్రాల్లో నటించేందుకు సమంత సిద్ధంగా ఉంది. ముఖ్యంగా సామ్ నటించే బాలీవుడ్ ఎంట్రీ మూవీ ఖరారైందని ఇటీవల వరుస కథనాలొస్తున్నాయి. ఇంతకుముందు సల్మాన్ ఖాన్ సరసన సమంత నటిస్తుందని ప్రచారం కాగా, ఇంతలోనే ఇప్పుడు షారూఖ్ ఖాన్ సరసన భారీ చిత్రంలో ఆఫర్ దక్కించుకుందని ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తల్లో నిజం ఎంత? అన్నది ఆరా తీస్తే అవన్నీ ఫేక్ వార్తలు అని స్పష్టత వచ్చింది.

2023లో హ్యాట్రిక్ విజయం సాధించి బాద్షా సింహాసనాన్ని తిరిగి పొందిన సంగతి తెలిసిందే. ఇంతకుముందు 'జవాన్'లో సౌత్ హీరోయిన్ నయనతారకు అవకాశం కల్పించాడు. జవాన్ 1000 కోట్లు పైగా వసూళ్లతో సంచలనం సృష్టించింది. అందుకే ఇప్పుడు మరో సౌత్ బ్యూటీకి షారూఖ్ అవకాశం ఇస్తున్నారని ప్రచారమైంది. ఈసారి జాక్ పాట్ సమంతను వరించిందని కూడా ప్రచారం సాగిపోతోంది. అయితే ఇందులో నిజం ఎంత? అన్నది ఆరా తీస్తే.. అవన్నీ గాలి వార్తలు అని తేలింది. డంకీ పెయిర్ షారుఖ్ ఖాన్ – రాజ్‌కుమార్ హిరాణీ మళ్లీ చేతులు కలిపారని, ఈసారి యాక్షన్–అడ్వెంచర్డే కం శభక్తి చిత్రం కోసం కలిసి పని చేస్తున్నారని పుకార్లు వచ్చాయి. %బా=ఖ% వరస హిట్లతో దూకుడు మీద ఉన్నందున ఫ్యాన్స్ ని ఈ వార్త ఎంతో ఎగ్జయిట్ చేసింది. అంతేకాదు.. పుష్పలో 'ఊ అంటావా ' పాటతో ఓ ఊపు ఊపిన సమంత షారూఖ్ సరసన నటిస్తుందని కథనాలొచ్చాయి. ఖాన్ – సమంత కలయికతో దక్షిణాది ఉత్తరాది ప్రాంతాలలో బాక్సాఫీస్ వద్ద భారీ తుఫాన్ సృష్టించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని కూడా ప్రచారమైంది. అయితే ఆ వార్తలు నిరాధారమైన పుకార్లు మాత్రమేనని తెలుస్తోంది. రాజ్‌కుమార్ హిరాణీ డుంకీతో భారీ బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌ని ఆశించారు. ఈ చిత్రం క్రిటిక్స్ నుంచి గొప్ప ప్రశంసలు అందుకుంది.. కానీ భారీ అంచనాలతో పోలిస్తే బాక్సాఫీస్ వద్ద తక్కువ పనితీరును కనబరిచింది. లైఫ్ టైమ్ మొత్తం 232 కోట్లు మాత్రమే రాబట్టిన ఈ సినిమా యావరేజ్ గ్రాసర్. రాజ్‌కుమార్ హిరాణీ ఇంకా డుంకీ పరాభవం నుంచి బయటపడలేదని కూడా గుసగుస ఉంది. అతడి తదుపరి ప్రాజెక్ట్‌పై నిర్ణయం తీసుకోవడానికి సమయం పడుతుంది. షారుఖ్ ఖాన్‌తో ఒక చిత్రం ఫైనల్ అవ్వాలంటే దానికి చాలా ప్రాసెస్ ఉంటుంది. ఖాన్ ఇంకా సరైన సబ్జెక్ట్‌ను కనుగొనే పనిలో ఉన్నాడు. అప్పటి వరకు ఏదీ ఖరారు కాదు అని తెలిసింది. ప్రస్తుతానికి %బా=ఖ% తన కుమార్తె సుహానా ఖాన్‌తో కలిసి కింగ్‌లో కనిపించనున్నారు. సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి పెద్దగా వివరాలేవీ వెల్లడి కాలేదు. కానీ ఇంతకు ముందెన్నడూ చూడని అవతార్‌లో సూపర్‌స్టార్ షారూఖ్ కనిపిస్తారు. అతడి లుక్ కి సంబంధించిన లీక్డ్ ఫోటో ఇంతకుముందు వైరల్‌గా మారింది. వీక్షకులలో ఇది ఉత్కంఠను పెంచింది. సుహానా ఖాన్ ఇప్పటికే 'ది ఆర్చీస్'తో ఆరంగేట్రం చేయగా.. షారూఖ్ తో ప్రాజెక్ట్ కోసం ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్న సంగతి తెలిసిందే.

# షాకిస్తున్న ప్రముఖ గాయని ఆస్తి ఐశ్వర్యం



ఇండియాలో ప్రతిభావంతులైన గాయనీమణులు ఎందరో ఉన్నారు. శ్రేయా ఘోషల్, సునిధి చౌహాన్, నేహా కక్కర్ సహా పలువురు సౌత్ గాయనీమణులు భారతదేశంలోని అగ్రశ్రేణి నేపథ్య గాయకులుగా చరిత్రకెక్కారు. అయితే రూ. 200 కోట్ల నికర ఆస్తి విలువతో భారతదేశంలోనే అత్యంత ధనిక మహిళా గాయనిగా ఉన్న తులసీ కుమార్ గురించి తెలిసింది తక్కువే. తులసి కుమార్ ప్రముఖ సినీ నిర్మాత భూషణ్ కుమార్ సోదరి. దివంగత గాయకుడు టి-సిరీస్ వ్యవస్థాపకుడు గుల్షన్ కుమార్ కుమార్తె. తన సోదరి కుశాలి కుమార్ నటి. తులసి కుమార్ నికర ఆస్తి విలువ నేటితరం ట్యాలెంటెడ్ యువగాయనీమణులు శ్రేయా ఘోషల్, సునిధి చౌహాన్, నేహా కక్కర్ మొదలైన వారి మొత్తం సంపద కంటే చాలా ఎక్కువ. తులసి కుమార్ 2009లో 'లవ్ హెూ జాయే' ఆల్బమ్‌తో గాయనిగా కెరీర్ ప్రారంభించారు. అనేక సినిమాలకు పాడారు. వాటిలో స్కూల్ లోని ముఝే తేరీ.. బిల్లు లోని 'లవ్ మేరా హిట్'.. వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ ముంబై లోని 'తుమ్ జో ఆయే' లాంటి చార్ట్ బస్టర్ పాటలు ఉన్నాయి. 37 ఏళ్ల గాయని హితేష్ రాల్వాన్‌ను 2015లో వివాహం చేసుకున్నారు. భారతదేశంలో టాప్ 10 గాయనీమణుల ఆస్తుల వివరాలు ఆసక్తిని కలిగిస్తాయి. మేటి ప్రతిభావని శ్రేయా ఘోషల్ నికర ఆస్తి విలువ రూ. 180-185 కోట్లు. సునిధి చౌహాన్ నికర ఆస్తి విలువ రూ. 100 కోట్లకు పైగా ఉండగా, ఆశా భోంస్లే నికర ఆస్తుల విలువ రూ. 80 కోట్లకు పైగా ఉన్నట్లు కథనాలొస్తున్నాయి. సింగింగ్ సెన్సేషన్ నేహా కక్కర్ ఆస్తి విలువ దాదాపు రూ.40 కోట్లు అని సమాచారం. వీళ్లందరి కంటే తులసి కుమార్ ఆస్తి విలువ చాలా ఎక్కువ.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com